దొంగ ఓట్లతోనే బాబు గెలుపు

- ఇప్పటికే 14 వేల ఓట్లు తొలగించిన ఎన్నికల కమిషన్
- మూడు నెలలు కష్టపడితే వైఎస్సార్ సీపీదే గెలుపు
- కుప్పం, గుడుపల్లె బూత్ కమిటీ సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్సీ


బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పంరూరల్: కుప్పంలో 35 ఏళ్లుగా చంద్రబాబు దొంగ, స్థానికేతరుల ఓట్లతో గెలుస్తున్నారని, దొంగ ఓట్లు తొలగిస్తే వైఎస్సార్ సీపీ గెలుపు తథ్యమని చిత్తూరు ఎంపీ ఎన్.రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ అన్నారు. శుక్రవారం స్థానిక వాణీ మహల్‌లో కుప్పం, గుడుపల్లె మండలాల బూత్ కమిటీ సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. వారు మాట్లాడుతూ, ఇప్పటికే కుప్పంలో 14 వేల దొంగ, నకిలీ, స్థానికేతరుల ఓట్లను తొలగించినట్లు స్వయంగా ఎన్నికల కమిషనే ప్రకటించిందని, మరో 12 వేల ఓట్ల వరకు పరిశీలనలో ఉన్నట్లు వారు చెప్పారు. ఈ దొంగ ఓట్లతోనే బాబు 35 ఏళ్లుగా నెట్టుకు వస్తున్నారని ధ్వజమెత్తారు. పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తే గెలుపు తథ్యమన్నారు. చాలన్నారు.

2 నెలల్లో హంద్రీ–నీవా జలాలు

ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించినా బాబు కుప్పం ప్రజలకు ఏమి చేయకపోగా, మరో అవకాశం ఇవ్వాలని ఆశించడం ఆయన నైతికత ఏపాటితో తెలుస్తోందని రెడ్డెప్ప అన్నారు. దివంగత నేత రాజశేఖరరెడ్డి పాలనలో కుప్పంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశారని, ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి కుప్పం పోలీసు, రెవెన్యూ డివిజన్లుగా ప్రకటించి కుప్పంను మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేశారని చెప్పారు. మరో అడుగు ముందుకేసి కుప్పానికి శాశ్వత తాగు, సాగునీటి అవసరాలు తీర్చేందుకు హంద్రీ–నీవా జలాలు తెస్తున్నారని పేర్కొన్నారు. మరో రెండు నెలల్లో స్వయంగా సీఎం చేతుల మీదుగా దీనిని ప్రారంభించేందుకు మంత్రి పెద్దిరెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు చెప్పారు. కుప్పం పరిశీలకుడు నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ, చంద్రబాబు లక్ష ఓట్ల మెజారిటీ కోసం టీడీపీ కష్టపడితే, మనం భరత్‌ను గెలిపించుకోవాలనే ఒకే ఒక్క లక్ష్యంతో పని చేయాలన్నారు. ఎంపీపీలు అశ్విని, వరలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి, ఎన్నికల పరిశీలకుడు రెడ్డెప్ప, హెచ్‌ఎం మురుగేష్, రెండు మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని జరుగు పంచాయతీ పరకుంట్లపల్లెలో ఎంపీతో కలిసి ఎమ్మెల్సీ భరత్ పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే భవిత


జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ భరత్

గుడుపల్లె: వైఎస్సార్ సీపీతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పిల్లలకు ఉజ్వల భవిత సాధ్యమని జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ అన్నారు. శుక్రవారం చిన్నగొల్లపల్లెలో ఆయన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ప్రజలు వివిధ పథకాల రూపేణా పొందిన పథకాల లబ్ధి సమాచారంతో ఉన్న బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామంలో ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మరోసారి వైఎస్సార్ సీపీని ఆశీర్వదించి, మళ్లీ జగనన్నను సీఎంగా ఎన్నుకుంటే రాష్ట్రంతోపాటు కుప్పం అభివృద్ధిని మరింత పరుగులు తీయిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ కృష్ణమూర్తి, సర్పంచ్ రుక్మిణి, ఎంపీడీఓ తాజ్‌మస్రూర్ తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకునేది జగనన్న మాత్రమే


సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పాలన గురించి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

- వైఎస్సార్ సీపీని మరోసారి ఆదరించండి
- ఎమ్మెల్యే వెంకటేగౌడ

గంగవరం: రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలకు మంచి జరగాలన్నా, ప్రభుత్వ పథకాలు యథావిధిగా కొనసాగి అందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నా జగనన్నను మళ్లీ ఆదరించాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రజలను కోరారు. మండలంలోని గంగవరం–2(చిన్నూరు) గ్రామ సచివాలయంలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ప్రజలు పొందిన వివిధ పథకాల లబ్ధి వివరాల బోర్డును సచివాలయంలో తొలుత ఆయన ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాలుగున్నరేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో చిన్నూరు సచివాలయ పరిధిలో అమ్మఒడి పథకం రూపేణా రూ.1.79 కోట్లు, విద్యాదీవెన కింద రూ.70 లక్షలు, రైతుభరోసా రూపేణా రూ.1.46 కోట్లు, వైఎస్సార్ ఆసరా రూ. 2.40 కోట్లు, పింఛన్లు రూ.4.36 కోట్లు, హౌసింగ్ రూ.1.24 కోట్లు.. కలిపి మొత్తం రూ. 23.40 కోట్లు ప్రభుత్వం నుంచి ప్రజలకు లబ్ధి చేకూరిందని వివరించారు. తాము నిత్యం ప్రజలతో మమేకవుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని, ఏరోజైనా మాజీ మంత్రి ఒక్క ఇంటి వద్దకైనా వెళ్లి ప్రజల బాగోగులు తెలుసుకున్నారా? అని ప్రశ్నించారు. ప్రజలను దగా చేసి మళ్లీ ఏ ముఖం పెట్టుకుని భవిష్యత్ గ్యారెంటీ పేరిట చంద్రబాబు ప్రజల్లోకి వస్తారని నిలదీశారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి భవిష్యత్తు లేకుండా చేయాలని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి, సర్పంచ్ చంద్రమ్మ, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, ఎంపీటీసీ లేఖ్య, సచివాలయాల మండల కన్వీనర్ వినోద్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వి.కోటలో ఎమ్మెల్యే రాత్రి బస

వి.కోట: వి.కోట సచివాలయం–1 పరిధిలో ఎమ్మెల్యే వెంకటేగౌడ శుక్రవారం సాయంత్రం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. సచివాలయ పరిధిలోనే రూ.28.14కోట్లతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. పార్టీ జెండాను నాయకులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి రాత్రి బస చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శులు పీఎస్ నాగరాజు, ఎస్‌ఏ గౌస్, సర్పంచ్ పీఎస్ లక్ష్మి, వైస్ ఎంపీపీ, తమీమ్‌ఖాన్, వైస్ సర్పంచ్ అక్మల్, నాయకులు హరికుమార్, షామీర్, పూలనాగ తదితరులు పాల్గొన్నారు.

గంధం ఊరేగింపు

పుంగనూరు : స్థానిక నాగపాళ్యంలోని హజరత్ సయ్యద్ జలాలుద్దీన్‌బాబా, మదీనీషాబాబా దర్గా ఉరుసు గంధం ఊరేగింపు శుక్రవారం సాయంత్రం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దర్గా కమిటీ అధ్యక్షుడు ఇనాయతుల్లా షరీఫ్, బాబాఫక్రుద్దీన్, నజీర్, యూసుఫ్ ఆధ్వర్యంలో గంధం ఊరేగింపుతో ఉరుసు ప్రారంభించారు. అనంతరం అన్నదానం చేశారు. శనివారం రాత్రి ఖవ్వాలి నిర్వహించనున్నట్టు తెలిపారు.

మళ్లీ వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యం: ఎమ్మెల్యే



పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీలో మళ్లీ వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా అందరూ సమష్టిగా కృషిచేసి జగనన్నను సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 13, 14, 5, 6,7 వార్డులకు సంబంధించి కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో ఆయన సమీక్షించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని, అలాగే గత టీడీపీ పాలనలో చంద్రబాబు హామీలను నెరవేర్చకుండా ఎలా వంచించాడో చాటిచెప్పాలని దిశానిర్దేశం చేశారు. సమీక్షలో పట్టణ కన్వీనర్ జాఫర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, సచివాలయ ఇన్‌చార్జ్‌లు, కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టెర్రకోట కళాకారులకు శిక్షణ

పలమనేరు: పట్టణ సమీపంలోని గంటావూరు టెర్రకోట హస్తకళాకారులకు ఐదునెలల శిక్షణా కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ఏపీ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎండీ బాలసుబ్రమణ్యం రెడ్డి ఆదేశాల మేరకు ఆ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యమూర్తి ఇక్కడి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, ఇక్కడి కళాకారుల్లో 30మందిని ఎంపిక చేసి వారికి ఐదునెలల పాటు మస్టార్ క్రాఫ్ మెనూ, కొత్త డిజైన్లు, టెర్రకోటలో న్యూ ట్రెండ్స్‌పై శిక్షణనిస్తున్నట్టు తెలిపారు. శిక్షణానంతరం వారికి సర్టిఫికెట్లను అందజేస్తామన్నారు. దీంతో బ్యాంకు రుణం, అలాగే స్వయం ఉపాధి పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్స్ మేనేజర్ వెంకట లక్ష్మణ్, రీచ్ ఫౌండేషన్ సిబ్బంది క్రిష్ణమూర్తి, స్థానిక టెర్రకోట సంఘ నాయకులు రామక్రిష్ణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.





పుంగనూరు: భీమగానిపల్లెలో... చౌడేపల్లెలో నిర్వహిస్తున్న ర్యాలీ, సోమల : సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న సర్పంచ్ రాజేశ్వరి

జనం నమ్మకం జగన్



పలమనేరు: పెంగరగుంటలో..

పుంగనూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కుల మతాలకతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందాయని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని భీమగానిపల్లెలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని పార్టీ మండల కన్వీనర్ కొత్తపల్లి చెంగారెడ్డి, సచివాలయల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డితో కలసి ఎంపీపీ నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గ్రామ కూడలిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. జనం అంతా జగనన్నను నమ్ముతున్నారన్నారు. ఇప్పటి వరకు భీమగానిపల్లెలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు మొత్తం రూ.56.19 కోట్లు లబ్ధిని ప్రజలు పొందారని వివరించారు. ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చౌడేపల్లె: చౌడేపల్లె–2 సచివాలయంలో పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, సచివాలయాల మండల కన్వీనర్ రుక్మిణమ్మ, సర్పంచ్ వరుణ్ భరత్ ఆధ్వర్యంలో 'రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ రామమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు ప్రభుత్వ పథకాల లబ్ధి సమాచార బోర్డును ఆవిష్కరించారు. బస్టాండు వరకు ర్యాలీగా వెళ్లి పార్టీ జెండా ఎగురవేశారు. వైస్ ఎంపీపీలు నరసింహులు యాదవ్, సుధాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్, ఉపసర్పంచ్ అల్తాఫ్, ఎంపీటీసీ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సోమల: దిడ్డివారిపల్లె సచివాలయ పరిధిలో జేసీఎస్ మండల కన్వీనర్ మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ రాజేశ్వరి, వైస్ ఎంపీపీ ప్రభాకర, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేంకటేశ్వరరావు మాట్లాడారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు, పార్టీ జెండా ఆవిష్కరించారు. రాత్రి గ్రామంలో బస చేశారు.

ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్, ఉప సర్పంచ్ వసంతమ్మ, శ్రీరాములు, యువరాణి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సదుం: ప్రతిపక్షాల నేతల ఇళ్లకూ వెళ్లి వారికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి సూచించారు. స్థానిక సచివాలయం–2 పరిధిలో శుక్రవారం సంక్షేమ పథకాల బోర్డు, మా నమ్మకం నువ్వే జగన్ కరపత్రాలను, పార్టీ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఎంపీపీ ఎల్లప్ప, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తిమ్మారెడ్డి, సర్పంచ్ ఉషారాణి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, బోయకొండ ఆలయ మెంబర్ భాస్కర్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, నాయకులు పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): రాయవారిపల్లె సచివాలయ పరిధిలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్, పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, సచివాలయ కన్వీనర్ ముర్వత్‌బాషా పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. పుచ్చలవారిపల్లెలో పార్టీ జెండా ఆవిష్కరించారు. సర్పంచ్ మునిరత్నం, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, వైస్ ఎంపీపీ రాశిప్రసాద్, గోవిందరెడ్డి, రాజమూర్తి, రామ్మూర్తి, బాలాజి పాల్గొన్నారు.

రొంపిచెర్ల: రొంపిచెర్ల–2 సచివాలయ పరిధిలో నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్'లో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారం బోర్డు, మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్, పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, సింగిల్‌విండో అధ్యక్షుడు హరినాథరెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, వైస్ ఎంపీపీ విజయశేఖర్, పలువురు పార్టీ నాయకులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మండలంలోని టి.వడ్డూరు, పెంగరగుంట పంచాయతీల్లో శుక్రవారం నిర్వహించారు. గతంలో చంద్రబాబు పాలనకు నేటి పాలకు ఉన్న తేడాను వివరించే ప్రశ్నావళిపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించారు. పెంగరగుంట పంచాయతీలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. సామూహిక భోజనాలు చేసి అక్కడి సచివాలయం వద్ద రాత్రి బస చేశారు. పార్టీ మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, జెడ్పీటీసీ మల్లిక, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగన్న, పీఏసీఎస్ చైర్మన్ రాజారెడ్డి, సర్పంచులు మునస్వామి, తిరుమలేష్, మాజీ సర్పంచ్ కుప్పయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: చలమంగళంలో శుక్రవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్‌లో ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగా రెడ్డి మాట్లాడారు. సచివాలయం వద్ద సంక్షేమ లబ్ధి సమాచార బోర్డును ఆవిష్కరించారు. ఎంపీటీసీ నాహీరా, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, పార్టీ నాయకులు లతీఫ్, సన్నపరెడ్డి, శంకర్ రెడ్డి, క్రిష్ణప్ప, షఫీవుల్లా తదితరులు పాల్గొన్నారు.



పెద్దపంజాణి : చలమంగళంలో..

బైరెడ్డిపల్లె: స్థానిక చెక్‌పోస్ట్ కూడలి వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప ఎగురవేశారు. అనంతరం సచివాలయం–2 వద్ద నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ ఆర్.కేశవులు, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కార్తిక్, సర్పంచులు వెంకటేష్, రమణారెడ్డి, చంద్రమౌళి, బాలక్రిష్ణగౌడు, ఎంపీటీసీలు నాగరాజ, వినాయకం, తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీడీఓ రాజేంద్రబాలాజి, పార్టీ నేతలు, గృహసారథులు, వలంటీర్లు, కన్వీనర్లు పాల్గొన్నారు.





సదుం: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు, పులిచెర్ల : పుచ్చలవారిపల్లెలో పార్టీ జెండా ఆవిష్కరణ, రొంపిచెర్ల : వైఎస్సార్‌సీపీ జెండాను ఎగుర వేస్తున్న ఎంపీపీ

మండలాభివృద్ధికి కృషి: ఎంపీపీ

పెద్దపంజాణి: మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధ్యక్షత వహించి ఎంపీపీ మాట్లాడారు. డిప్యూటీ తహసీల్దార్ ఫణికుమార్, వ్యవసాయాధికారి రభీబా,ఎంఈఓ గోపాల్ రెడ్డి హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, వైద్యాధికారి మురళి తదితరులు తమ శాఖల పురోగతిని వివరించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు సుష్మకీర్తి, వైస్ ఎంపీపీలు జీడీ బాబు, మండల కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, ఎంపీడీఓ అబ్దుల్ రహీం, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగా రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు



రొంపిచెర్ల: పెద్దమల్లెల ఉన్నత పాఠశాలలో గత విద్యాసంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శుక్రవారం నగదు పురస్కారాలను అందజేశారు. వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన శశిప్రియ(575మార్కులు), యువకిశోర్(537 మార్కులు), వేదవతి(532మార్కులు)కి రూ.15వేలు, రూ.10వేలు, రూ.10వేలు చొప్పున ప్రదానం చేశారు. పూర్వ విద్యార్థి దేవులపల్లె నాగరాజరెడ్డి తన తండ్రి రామచంద్రారెడ్డి స్మారకార్థం ప్రతి ఏటా ఈ పురస్కారాలను ఇస్తున్నారు.

విద్యార్థులకు టాలెంట్ పరీక్ష

బైరెడ్డిపల్లె: మండలంలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు పాఠశాల స్థాయిలో శుక్రవారం నిర్వహించిన చెకుముఖి టాలెంట్ పరీక్షలకు 1,120 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈఓ సాయిలీల తెలిపారు.

పర్యావరణంపై అవగాహన ర్యాలీ

రొంపిచెర్ల: పర్యావరణ పరిరక్షణపై స్థానిక శ్రీవాణి పాఠశాల విద్యార్థులు వివిధ రకాల పక్షులు, వన్యప్రాణుల వేషధారణతో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు అమరనాథరెడ్డి మాట్లాడారు. సచివాలయ కార్యదర్శి రవిచంద్రబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



